● సంధ్యా వేళల్లో..సూర్య కిరీటం



సూర్యాస్తమయం అవుతున్న వేళ.. సాగర తీరంలోని 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం నెక్లెస్ రోడ్డులోని సందర్శకులకు ప్రత్యేకంగా దర్శనమిచ్చింది. అస్తమిస్తున్న భానుడు బాబాకు శిరస్త్రాణం (సూర్య కిరీటం) గా ఉండి, ఆయన రాజనీతిజ్ఞుడే కాదు.. దైవాంశ సంభూతుడని ఆదివారం పలువురికి చాటి చెప్పింది. సందర్శకులు ఈ దృశ్యాన్ని చూసేందుకు, వారి కెమెరాలలో బంధించేందుకు ఆసక్తి చూపారు.

## అందరినీ సమానంగా చూడాలి

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 10: మానవ హక్కుల పరి రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నగర అధ్యక్షుడు ఆర్‌కే ప్రసాద్ సూచించారు. ప్రపంచ పౌర హక్కుల పరిరక్షణకై 'సార్వత్రిక మానవహక్కుల ప్రకటన'ను ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1948 డిసెంబర్ 10న తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఆ రోజును పురస్కరించుకుని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని కౌన్సిల్ నగర కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అందరినీ సమానంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ప్రతినిధులు మల్లేశ్, నర్సింగబాలస్వామి, అనుముల ప్రభాకరాచారి, కృష్ణ, మధుకృష్ణ, రాజు, అయిలయ్య, వెంకటేశ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణంలో ఆధార్ కార్డు చూపించి ప్రయాణిస్తున్న మహిళలు



# ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

### రూ.10 లక్షల బీమా ప్రారంభోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత

కంటోన్మెంట్/బొల్లారం: రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద బీపీఎల్ కుటుంబాలకు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే కార్యక్రమాన్ని ఆదివారం ఎమ్మెల్యే లాస్యనందిత ప్రారంభించారు.కంటోన్మెంట్ నాలుగో వార్డు పికెట్‌లోని ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.నిరుపేద రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ మేరకు లాస్య నందిత ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన తర్వాత తొలి అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న నేపథ్యంలో స్థానికులు భారీ ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లాస్య నందిత మాట్లాడుతూ...ప్రజలు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,వైద్య సేవలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్,పాండు యాదవ్,భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్,తహసీల్దార్ అశోక్ కుమార్,వైద్యులు రాజ కుమారి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ నాలుగో వార్డు పికెట్‌లోని ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లాస్య నందిత



పికెట్ ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే లాస్య నందితను కలిసి శుభాకాంక్షలు చెబుతున్న వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు

## ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభం

మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఎమ్మెల్యే లాస్య నందిత ప్రారంభించారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని జూబ్లీ బస్‌స్టేషన్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో మహిళలకు ఎంతో లాభం చేకూరుతుందన్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే మహిళలకు,విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రామ్మోహన్,బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత,అధికారులు, నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ

### అయ్యప్ప భక్తి పాటలతో మార్మోగిన నామాలగుండు

సికింద్రాబాద్,డిసెంబర్10: సీతాఫల్‌మండి డివిజన్ పరిధి నామాలగుండులోని మేడిబావిలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజ ఘనంగా జరిగింది.ఆదివారం జరిగిన పూజలో అయ్యప్ప స్వాములతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప శరణు గోషలతో ఆప్రాంతమంతా మార్మోగింది. అయ్యప్ప పాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు అయ్యప్ప స్వాములు మాడిశెట్టి యాదగిరి, శివ, సంతోష్, ప్రసాద్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



మేడిబావిలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న స్వాములు

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

సికింద్రాబాద్,డిసెంబర్10: బీఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని సికింద్రాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు మల్లారి అనిల్‌కుమార్ అన్నారు.యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన త్వరగా డిశ్చార్జి అయి తిరిగి వచ్చి ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా నాయకులు,కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు కూడా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు చెప్పారు.తాము కూడా కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.





తాడ్‌బండ్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో.. (షట్పాంశ) భోగ శ్రీ అన్నకూట మహోత్సవాన్ని పురస్కరించుకొని తాడ్‌బండ్ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆదివారం దివ్య జ్యోతి సందర్భంలో భాగంగా భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. –బొల్లారం, డిసెంబర్ 10